ప్రదేశ్ కార్మికసహకార అనుబంధంతో ప్రజా
<ISALAANDHRA, VIJAYAWADA Phone 376
ఉదయం
* * Regd No. H. 203

విశాలాంధ్ర

702258

సంపుటి 16, సంచిక 21] విజయవాడ 14—4—1966 గురువారం [8 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	వీపెంబుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

కుష్ఠు సమస్త మహా వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరమురామగుప్త
అమర జ్యోతి పౌడర్స్ మాచాపురం. కర్నూలు జిల్లా.

రొడీషియాలో స్మిత్ ముఠాపై సైనిక చర్యలు అమలుజరపాలి

శ్రీ సుందరయ్య మరి 38 మంది డిటెన్యూల విడుదలకు ఉత్తర్వు

హైదరాబాద్, ఏప్రిల్ 13

శ్రీ సుందరయ్యతోసహా మొత్తం 39 మంది మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుల్ని విడుదల చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

కొత్తగా విడుదలయ్యే ఉత్తర్వు లిచ్చబడిన వారిలో నల్గురు శాసనసభ్యులు ఉన్నారు. శ్రీ సుందరయ్యతోపాటు శాసన సభ్యులు శ్రీయుతులు కె. బుచ్చయ్య, కె. రామచంద్రులు, ఉప్పల మల్లయ్యలు ఉన్నారు.

ఈ క్రింద వారి విడుదల కూడా ఉత్తర్వులు జారీచేశారు.

శ్రీయుతులు కె. యస్. నరసింహం, ఎ. పి. టి. యు. సి. అధ్యక్షులు కె. కృష్ణమూర్తి, పి. వెంకటప్పయ్య, పి. శ్రీనివాసరావు, యస్. అంకిరెడ్డి, కె. రామరాజు, బి. చంద్రన్న, బి. హెచ్. నారాయణమూర్తి, యం. సోమారావు, ఎ. వెంకటసుబ్బారావు, టి. సాల్మన్ రాజు, శ్రీ టి. రామరాజు, ఎల్. సుబ్బనారాయణరాజు, ఎ. నరశింహారావు, యం. శ్రీరాములు, ఇ. కోటేశ్వరరావు, బి. వెంకటయ్య, కె. లక్ష్మణరావు, టి. నరసారెడ్డి, ఎస్. వెంకట్రామయ్య, వి. ప్రభాకరరావు, యం. వెంకటేశ్వర్లు, యస్. పాపిరెడ్డి, యస్. పి. శ్రీహరి, యస్. శాంతయ్య, పి. ఆర్. భగవాన్‌దాస్, పి. చెన్నయ్య, ఎ. వెంటయ్య, ఎ. సోమయ్య, ఇ. నరశింహారెడ్డి, కె. సుబ్బారెడ్డి, పి. వెంకటనారాయణ, ఇ. లక్ష్మీనారాయణ, సి. నరశింహారెడ్డి, యస్. లక్ష్మి, నరసయ్య.

శ్రీ సుందరయ్య ప్రస్తుతం ఢిల్లీలోవున్నారు. సుప్రీంకోర్టుముందున్నతన హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ వగైరా లయన అక్కడ ఉన్నాడు.

విడుదల ఉత్తర్వులను ఢిల్లీకి తెలియచేస్తారు

శ్రీ అశోక్ మెహతా అమెరికా పర్యటన

అమెరికా వర్గాలు వెల్లడి

వాషింగ్టన్, ఏప్రిల్ 13

భారత ప్రణాళికా సహాయాలకాలను గురించి చర్చించేందుకు భారత ప్రణాళికా మంత్రులు అశోక్‌మెహతా వర్షం ప్రారంభిస్తారని యిక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

భారత పరిస్థితి ప్రణాళికలో ఆర్థిక సహాయాన్ని గురించి. ప్రసంగిస్తారు. అమెరికా ప్రభుత్వ అధికారులతో చర్చలు జరపేందుకు భారత ప్రణాళికా సంఘం. ఆర్థిక సంఘ సభ్యులలో శ్రీ మెహతా యిక్కడకు వస్తారని తెలుస్తున్నది.

మాంఛీర్ జిల్లా అగ్నిప్రమాదాల్లో 8 గురు మరణం

లక్షలాది రూపాయలు విలువగల ఆస్తి బుగ్గిపాలు

మాంఛీర్, ఏప్రిల్ 12

మాంఛీర్‌జిల్లాలో గతవారం సంభవించిన దారుణ అగ్నిప్రమాదాల్లో 8 మంది దుర్మరణం పాలయ్యారు. 63 గృహములైన గాయపడ్డారు. సుమారు 100 పశువులు కాలిపోయాయి. లక్షలాది ఆస్తి నష్టమయిందని అధికార ప్రకటన తెలుపబడింది.

ముద్రాహార్‌లో జరిగిన అగ్నిప్రమాదం అన్నింటికంటే భయంకర మయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు స్త్రీలతోసహా 7 గురు మరణించారు. గ్రామంలోని 300 హరిజన్లు నష్టమయినారు.

గాయపడినవారు జాన్పుర్‌లలో చైతన్యం పొందుతున్నారు.

మరో గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఒకరు మరణించారు. 30 హరిజన్లు పూర్తిగా భస్మమయ్యారు.

పట్లియాలాలో ప్రమాదంలో 60 ఇండ్లు కాలిపోయాయి. 50మంది ఆస్తి నష్టం జరిగింది.

అజ్జల్ రాంపూర్‌లో 70 ఇండ్లు కాలిపోయాయి. ఇక్కడ 30 మంది పశువులు బుగ్గిపాలు కావాలి.

మరో గ్రామం బుర్హాపూర్‌లో 33 ఇండ్లు కాలిపోయాయి. 30 మంది ఆస్తి నష్టం జరిగింది.

భారత్‌కు 15 లక్షల స్టెర్లింగుల డెన్మార్క్ ఋణం

ఆహారపదార్థాలకొనుగోలుకై

కోపన్‌హాగన్, ఏప్రిల్ 13

భారతదేశం ఆహారపదార్థాలను కొనుగోలు చేసుకోనడానికి, 3 కోట్ల క్రోనేరు (1500000 స్టెర్లింగులు) పట్టేటి రుణాన్ని యివ్వడానికి డెన్మార్క్ విదేశాంగమంత్రి అంగీకరించాడు.

5 సంవత్సరాల కొకసారు చెల్లిస్తూ యీ మొత్తాన్ని 15 సంవత్సరాలలో తీర్చవలసి వుంటుంది.

ఈ అప్పు యిచ్చేముందు, వర్ధమాన దేశాలకు ఆర్థిక సహాయం యిచ్చే విషయంలో హేస్టుతీసుకరాదని వుంటుంది. ఇప్పటి నిబంధనల ప్రకారం ఆహార కొనుగోలుకు అప్పులు యివ్వరూడదు.

ఏప్రిల్ 25 న పి. యస్. పి. ఆధ్వర్యాన బస్తర్ దినోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ఏప్రిల్ 25 న బస్తర్ దినోత్సవాన్ని జరపాలని నేడక్కడ సమావేశమైన పి. యస్. పి. జాతీయ కార్యవర్గ సంఘం కమిటీ నిశ్చయించింది.

జపాన్ ముఖ్యమంత్రి ఎసాకా సాంతో భారతదేశంలో పర్యటించ వచ్చునని తెలుస్తున్నది.

యు.పి.లో 29 మంది డిటెన్యూల విడుదల

లక్నో, ఏప్రిల్ 13

మార్క్సిస్టు - కమ్యూనిస్టుపార్టీకి చెందిన 29 మంది డిటెన్యూలను విడుదలచేస్తూ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీచేసింది.

కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఈ విడుదల ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

ఈ రాష్ట్రంలో ఇంకా 31 మంది మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ డిటెన్యూలు జైళ్ళలో వున్నారు.

ఫ్రాన్సు సూచనకు అమెరికా విముఖత

ఫ్రెంచి భూభాగంనుండి నాటో సైనిక స్థావరాలను ఎత్తివేసే విషయమై

వాషింగ్టన్, ఏప్రిల్ 13

ఫ్రెంచి భూభాగంనుండి అమెరికా సైనిక స్థావరాలను, నాటో యుద్ధ కూటమి సైనిక సంస్థలన్నిటినీ 1967 ఏప్రిల్ 1 వ తేదీలోగా ఉపసంహరించాలన్న ఫ్రెంచి ప్రభుత్వ ప్రతిపాదనను అమెరికా వ్యతిరేకించింది.

నాటో కూటమితో తెగతెంపులు చేసుకునే వ్యవహారంపై మార్చి 9 వ తేదీన ఫ్రెంచి ప్రభుత్వం పంపిన మెమొరాండానికి అమెరికా ప్రభుత్వం సమాధానమిస్తూ, ఫ్రెంచిభూభాగం నుండి నాటో సైనిక స్థావరాలను త్వరితగతి ఉపసంహరించడంవల్ల నాటోకూటమిలోని సభ్య రాజ్యాల రక్షణ చర్యలు నీరుకారిపోగలవని పేర్కొన్నది.

అమెరికా ప్రభుత్వంపంపిన సమాధానాన్ని అమెరికా విదేశాంగశాఖ నిన్న ఇక్కడ ప్రకటించింది.

1953 డిసెంబరు 8 వ తేదీ ఒప్పందం నిబంధనలపై లోబడి అమెరికా సైనిక స్థావరాలు ఉపసంహరించే విషయమై అమెరికా ప్రభుత్వం ఫ్రాన్సులో చర్చలు జరపవానికి సిద్ధంగా వున్నదని ఈ శాఖ పేర్కొన్నది.

ఈ ఒప్పందం నిబంధనల ననుసరించి చర్చలు పార్టీలు ఒక సంవత్సరం సంప్రదింపులు అనంతరం కూడా ఒప్పందానికి రాలేకపోతే, ప్రత్యేకంగా ఏర్పడిన ఏడాది అనంతరం ఈ ఒప్పందాన్ని రద్దుచేసుకో వచ్చు.

మే 4 న డేనియల్ వాల్కాట్ పై విచారణ

ముద్రాసు తరలింపడానికి వారంటు

ముద్రాసు, ఏప్రిల్ 13

అనేక నేరాలు కారకుడైన అమెరికా చోట్టుకు డేనియల్ వాల్కాట్‌ను, ఫ్రెంచి చోట్టుకు డెస్టాయేరాంగాను కోర్టు హాజరు పరచవలసిందిగా పూనమల్లి జడ్జిడిజనల్ మేజిస్ట్రేట్ నేడు వారంటు యిచ్చాడు.

విదేశీయుల చట్టానికి, దేశరక్షణ చట్టానికి వ్యతిరేకంగా వారిపై అభియోగాలు మోపారు. వీరిద్దరినీ మే 4 న విచారిస్తారు.

లండన్ నుండి వస్తున్న వీరిని ముద్రాసు విమానాశ్రయంలోనే అరెస్టు చేసారు. వీరిద్దరూ కోర్టులో నేరాన్ని అంగీకరించారు.

రెండుశతాబ్దాలనాటి రష్యన్ పద్యాలలో భారత సంస్కృతి

మద్రాసులో సోవియట్ చలన చిత్ర దర్శకుని వెల్లడి

మద్రాసు, ఏప్రిల్ 13

భారతదేశంలో పర్యటిస్తున్న సోవియట్ చలన చిత్ర కళాకారుల ప్రతినిధివర్గం నేడు ఢిల్లీనుండి మద్రాసు చేరింది. ఇక్కడ వారం రోజులపాటు వుంటుంది.

దక్షిణ భారత చలన చిత్ర వాణిజ్యమండలి వారు నిర్వహిస్తున్న సోవియట్ చలన చిత్రోత్సవాలను పచ్చి శుక్రవారం మద్రాసు గవర్నరు శ్రీ పంజాబ్రాబ్రెడ్డి ప్రారంభోత్సవం చేసారు.

ఈ ప్రతినిధివర్గంలో నలుగురు సభ్యులున్నారు.

ప్రముఖ సోవియట్ దర్శకుడు అల్లాయ్ కారిలియోవ్ నాయకత్వం వహిస్తున్నారు.

200 సంవత్సరాల కాలంనాడు నివసించిన దర్శకుడేనిదుర్కవి. మహాకవి పుష్కిన్ కవి పద్యాలను ఆధారాన్ని. వాటిలో భారతీయుల సంస్కృతి,జీవనవిధానాలలో ప్రతిబింబించాయని అప్పటినుండీ భారతదేశంలో పర్యటించాలని కుతూహలం కలిగినదని ఆయన అన్నారు. తాను అనేకభారత చిత్రాలను ప్రత్యేకంగా నృత్యాలలో నమ్మశక్యమైన చిత్రాలను చూచానని ఆయన అన్నారు.

ఏప్రిల్ 19 న పుదుచ్చేరి పర్యటించవలసిందిగా వారికి చెన్నపురి గవర్నరు, ముఖ్యమంత్రి పంపిన ఆహ్వానాన్ని ప్రతినిధివర్గ సభ్యులు అంగీకరించారు.

రు. 76.78 కోట్ల జాతీయ రక్షణ నిధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

1963 మార్చి అంతవరకు 7.6.78 కోట్ల రూపాయలు జాతీయ రక్షణ నిధికి విరాళాలొచ్చాయి. 65 నెల్లాలు 1 తర్వాత ఇందులో 16.15 కోట్లు విరాళాలొచ్చాయి.

ఐరాస వలస నిర్మూలన సంఘంలో భారత ప్రతినిధి ఉద్ఘాటన

నేటి విషమ స్థితికి బాధ్యత బ్రిటన్ దేనని స్పష్టీకరణ

బరాసు (న్యూయార్క్), ఏప్రిల్ 13

రొడీషియా శ్వేతజాతి ప్రభుత్వంపై సైనిక చర్యలో సహా నిర్దిష్టమైన తక్షణ చర్యలు గైకొనాలని భారతదేశం నిన్న బరాసును డిమాండు చేసింది.

రొడీషియాలో పరిస్థితి మహా తీవ్రంగా, శాంతికి ప్రమాదకరంగానున్నదని, దానికి బ్రిటన్ బాధ్యత వహించవలసివుంటుందని భారత ప్రతినిధి స్పష్టం చేశారు.

భారత ప్రతినిధి శ్రీ పి. అల్. మహేశ్వర్ నిన్న బ.రా.సు వలస నిర్మూలన కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ, రొడీషియాలో పరిస్థితి చాలా ఉద్రిక్తంగా వున్నదని, శాంతికి తీవ్రమైన ప్రమాదం కల్గిస్తున్నదనీఅన్నారు.

రొడీషియాపట్ల తనకు బాధ్యత ఉన్నదని బ్రిటన్ చెప్పడంసరికాదు. అదనపు నేపథ్యంలో విషమ పరిస్థితికి బ్రిటన్ బాధ్యత వహిస్తున్నదని చెప్పడం సక్రమమని పించుచుంటుందని ఆయన అన్నారు.

టీకా లేదుకు వెళ్ళిన సూనె మాంటర్లపై జాత్యభిమానానికి బ్రిటన్‌కు అసమంజసత్వం ఉద్రేకతానందం చేసిన తీర్మానం రొడీషియాకు ప్రవాస సూనె సరఫరా కేంద్రమైన దక్షిణాఫ్రికాసుంటి వ్యక్తి మరల్బ రాన్నే ఉద్దేశించిందని ఆయన అన్నారు.

రొడీషియా తిరుగుబాటును అణచే విషయంలో బ్రిటన్ అనుసరిస్తున్న పట్టీపట్టని ధోరణిని, అసమర్థపు చర్యలను ఆయన నిశితంగా విమర్శించారు.

అఫ్రికన్ ప్రజలపట్ల బ్రిటన్ విశ్వాసంతో వ్యవహరించలేదని ఇండోనేషియా.

ఆర్థిక ఆంక్షలను విధించే విషయమై ప్రస్తావించి. ఆ దిశలో ఇవి పూర్తిగా ఫలప్రదమయ్యాయని రొడీషియాపై ఆజ్ఞాపూర్వకమైన చర్యలు గైకొనాలని ఆయన డిమాండ్ చేశారు.

సమావేశపరచ నిమిత్తం ఈ కమిటీ సమావేశం భారత కాలమాన ప్రకారం శుక్రవారంనాటికి వాయిదా వేసింది,

అంతకు ముందు జరిగిన చర్చల్లో ఇథియోపియా ప్రతినిధి ప్రసంగిస్తూ,రొడీషియా శ్వేతజాతి ప్రభుత్వాన్ని అణచివేసే విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం బుద్ధిపూర్వకంగానే మౌనక విధానాన్ని అనుసరిస్తున్నదని విమర్శించారు.

ప్రత్యేకంగా జాత్యభిమానానికి పూనుకొని, అక్కడ పాతుకపోయిన శ్వేత జాతీయులను కొనగింతవడమే రొడీషియా సమస్యకు వాస్తవిక పరిష్కార మార్గమని ఆయన ఉద్ఘాటించారు.

రొడీషియాలో తిరుగుబాటును అణచడానికి హామీలు పట్టదని, కొన్ని వారాల్లోనే అది జరుగుతుందని గత జనవరి 2 వ తేదీన విన్సన్ చేసిన ప్రకటన సమస్య తీవ్రతను మెచ్చాడ్లు పట్టించడానికి బుద్ధిపూర్వకంగా చేసినట్టేనని ఆయనతీవ్రంగావిమర్శించారు.

రొడీషియా తిరుగుబాటును అణచడానికి జాత్యభిమానానికి పూనుకోవాలని ఈ కమిటీ సమావేశం రీత్యానింత గలదని అభిజ్ఞవర్గాలు వారు భావిస్తున్నారు.

ఈ తీర్మానాంతరం, రొడీషియా సమస్యను పునఃపరిశీలించాలని ఆఫ్రికాఖండాల భద్రతా సంఘానికి విజ్ఞప్తి చేయగలదని కూడా వారు చెప్పారు.

పటాన్కర్ సూచనకు అస్సాం కాంగ్రెస్ నాయకుల ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

అస్సాంనుండి ఎన్నికైన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దాలిహాను నేడిక్కడ కలుసుకొని, మిజోప్రాంతాల్ని అస్సాంలో నుండి వేరు పరచి కేంద్రం పాలనక్రిందకు తీసుకరావాలనే శ్రీ పటాన్కర్ సూచనకు తమ ప్రాతికూల్యాన్ని వ్యక్తంచేశారు.

ఆ సూచనను అమలుజరపటం వేర ప్రమాదకరమని విరుద్ధమని. అంతేగాక ఆ ప్రాంత భద్రతకు ప్రమాదకరమని వీరు చెప్పారు.

ఈ సూచన. అసంగీకరమైనదని, దుష్ప్రచారంతోనూడినదనీ యిటీవల అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అమోదించిన తీర్మానాన్ని యీ కాంగ్రెస్ సభ్యులు బలపరచారు.

అస్సాం నాగాభూమి విడిపోయినాక నుండీ కొన్ని ప్రాంతాలు ఆర్థిక పరిస్థితి దాగా దెబ్బతిన్నదని. అందువల్ల కేంద్ర సహాయంతో యీ ప్రాంతాల్ని అభివృద్ధిచేసే ప్రత్యేక పథకం చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

పటాన్కర్ నివేదికను పరిశీలించేందుకు అస్సాం రాష్ట్ర మంత్రివర్గం. ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ త్వరలో సమావేశం కానున్నట్లు తెలుస్తున్నది.

కామరాజ్ వద్దకు స్వర్ణకార సంఘ ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

బంగారం కంట్రోలు ఉత్తర్వును ఉపసంహరించ చేయమని విజ్ఞప్తి చేసేందుకు అఖిల భారతీయ స్వర్ణకార సంఘ ప్రతినిధి వర్గ సభ్యులు నేడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌ను కలుసుకొన్నారు.

తమ కోర్కెల సాధనకై ఈ మాసం చివరి వారంలో దేశ వ్యాప్తంగా ఆందోళన ప్రారంభించాలని స్వర్ణకార్ల సంఘం నిర్ణయించుకొన్నది.

గడ్డి దిగడానికి గ్రీక్ ప్రభుత్వవిముఖత

ఏథెన్సు ఫిబ్రవరి 12

సైప్రస్ విషయంలో గ్రీస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా గ్రీసు ఉపప్రధాన మంత్రి రాజీనామా ఇచ్చినప్పటికీ అధికారంలో వుండవలసిందే గ్రీసుప్రభుత్వం గతరాత్రి నిర్ణయించింది.

గత రాత్రి జరిగిన మంత్రివర్గ అత్యవసర సమావేశం పై నిర్ణయాన్ని తీసుకొన్నది. ప్రధానమంత్రి సైప్రస్ పాలన్ పట్ల తన సమావేశం ఏకగ్రీవంగా విశ్వాసప్రకటన చేసినదని సమావేశానంతరం వెలువడిన ప్రకటన పేర్కొన్నది.

పార్లమెంటులో ప్రభుత్వంపై విశ్వాస ప్రకటనను ప్రతిపక్షసభ్యులు చర్చలను సైతం సంపాదించగలవన్న విశ్వాసాన్ని ప్రధాన మంత్రి వ్యక్తంచేశారు.

భారత - జెక్ దేశాల ఆర్థిక, వాణిజ్య సహకారకమిటీ

మంత్రులస్థాయిలో యేర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ఆర్థిక, వాణిజ్య సాంకేతిక సహకారాల వ్యవహారాలపై మంత్రుల స్థాయిలో భారత - చెకోస్లోవేకియా కమిటీ ఒక దానిని యేర్పాటు చేశారు. ఈ కమిటీలోని భారత దేశ పక్షానికి ప్రణాళికా మంత్రి శ్రీ అశోక్ మెహతా అధ్యక్షులుగా వుంటారు. జెకోస్లోవేకియా పక్షానికి ఉపప్రధాని జోసెఫ్ట్రెబిస్కీ అధ్యక్షులుగ వుంటారు.

ఉభయదేశాల ఆర్థికాభివృద్ధికి తగిన అవకాశాలను యీ కమిటీ సంయుక్తంగా పరిశీలించి సహకార రంగంలో మెరుగైన అవకాశాలున్నాయో తెలుసుకొంటుంది.

ప్రత్యేకంగా ఉత్పత్తి రంగంలో ఉభయ దేశాల మధ్యవున్న ఆర్థిక ఒప్పందాలను అమలు పరచడానికి తగిన చర్యలను తీసుకోనడానికి యీ కమిటీ పరిశీలిస్తుంది.

ఉభయదేశాల మధ్య మైత్రీ ఒప్పందాన్ని ఏర్పాటు చేయాలన్న విషయానికి సంబంధించి అభివృద్ధి సాధించబడుతున్నది.

బాణిజ్య, నౌకా వ్యవహారాలపై గురించి జెకోస్లావేకియా ప్రధాని భారత మంత్రులతో చర్చలు జరిపారు. శాంతియుత కార్యకలాపాలకు అణుశక్తిని ఉపయోగించడానికి ఒప్పందంచేసుకొనడానికి కొంత అభివృద్ధి సాధించబడుతున్నది.

సైగాన్‌లోని ప్రభుత్వ వైమానిక స్థావరంపై గెరిల్లాల దాడి

30 విమానాలు, ఒక ఆయిల్ టాంకు బుగ్గిపాలు

దానాంగ్, హ్యూ నగరాలలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు

సైగాన్, ఏప్రిల్ 13

సెంట్రల్ సైగాన్‌కు మూడుమైళ్ళ దూరంలో వైమానిక స్థావరంపైన దక్షిణ వియత్నాం జాతీయవిముక్తి సంఘపు వాలంటీర్లు(గెరిల్లాలు)దాడిచేసి అమెరికా వైమానిక కాపు సిబ్బందికి చెందిన 9 గురిని, వియత్నాం జాతీయుడైన ఒక ఇంజనీర్‌ను హతమార్చారు. ఈ దాడిలో 23 హెలికాప్టర్లు, 7 విమానాలు ధ్వంసమయినాయి.

సుమారు 20 నిముషాలపాటు గెరిల్లాలు కురిపించిన పిరంగి గుండ్లకు గురయి 155 మందికి పైగా, అమెరికా సైగాన్, సైనికులు గాయపడ్డారు. గాయపడిన వారిలో 109మంది అమెరికన్లు.

సి-47 సమీపాన సైగాన్ ప్రభుత్వ విమానాలు రెండు ధ్వంసం మయినాయి.

ఈస్థావరం వద్దనగల పాత విమాన స్థావరంలోని ఆయిల్ టాంకును గెరిల్లాలు ప్రయోగించిన పిరంగి గుండ్లు తగిలి బద్దలై చెట్ట మంటలు రేగాయి. దాడి జరిగిన 6 గంటల తర్వాత కూడా ఈ మంటలు ఆరలేదు. ప్రత్యక్షమున్న మిగతా టాంకులకు నిప్పు అంటుకోకుండా రాకపోవటానికి అగ్నిమాపకదళాలు యత్నంచేస్తున్నాయి. మొత్తం 10 వేల డాలర్ల ఆయిల్ మండిపోయింది.

గెరిల్లాలు ప్రయోగించిన పిరంగి మోటాలు 60 కి మైగా మరియే వైమానిక స్థావరం మీద, పక్కనున్న పాత విమానాశ్రయంమీద పడ్డాయి.

ఒక జెట్ విమానంకూడా పిరంగి గుండ్ల దెబ్బకు దాగా పాక్షికంగా దెబ్బతినినట్లు తెలుస్తోంది.

గెరిల్లాలాడి రాత్రి 12 గంటల తర్వాత కొద్దినిముషాలలో జరిగింది. వెల్లడాయనూడు మూడుగంటల వరకు గెరిల్లాలు చెదురు చదురుగా సైగాన్ శివార్లలో కాల్పులు జరుపుతూనే వున్నారు.

సాయుధ హెలికాప్టర్లు, వాహనాలు, మరుతుపాయలతో విమానస్థావరం చుట్టూ సిగరెట్లు దాడి చేస్తున్నగెరిల్లాలపై దెబ్బ తీయటానికి యత్నించి విఫలమయ్యాయి.

ఈ రాత్రి సైగాన్‌లో చాలా చోట్ల బాంబులు గెరిల్లాలు విస్ఫోటనం ప్రభుత్వ దైనందిన, పోలీసుయిడ దాడులు జరిగాయి.

కాబట్టి మెకాంగ్ ఒక పెద్ద పారిశ్రామిక కేంద్రంలోకి గెరిల్లాలు చేసిందాడు చేయగా ఇద్దరు సైగాన్ సైనికులు మరణించారు. మరో యిద్దరు గాయపడ్డారు.

మిగతావాళ్లలో ఇద్దరుదారిదోపిడీలు.ఒక లిక్విడ్ డ్రైవర్ గాయపడ్డారు.

విమాన స్థావరంవద్ద ఇంకా పెద్దలు సంఖ్యలు మండుతూనే వున్నాయి. దాదాపు 6 అగ్నిమాపక దళాలు మండుతూనే వుండేందుకు తీవ్రంగాప్రయత్నిస్తున్నాయి.

వైమానిక స్థావరం చుట్టూ ప్రభుత్వం పెద్ద ఎత్తున సైనిక బందోబస్తు ఏర్పాటు చేసింది.

దాడి జరిగిన సమయంలో విమాన స్థావరంలో వున్న సైగాన్ ప్రధాని 'కి' తన ధర్మపత్నితో కలిసి హెలికాప్టర్‌లో పారిపోయాడు.

చేరంలో ఉన్న రాజకీయ ఉద్రిక్తత పరిస్థితి, ఇది తిరుగుబాటు అయిపుంటుందని అయన భయపడ్డాడు.

దాడికి కొద్దినిముషాల ముందు వైమానిక స్థావరంలోని తన ఇంటికి పక్కన పక్కలా దిలేకపడంలో 'కి' ప్రసంగించాడు. మాట్లాడుతుండగా 30 మీటర్ల దూరంలో హెలికాప్టర్‌ను అట్టి పెట్టుకున్నాడు.

'కి' కాస్త పైకిరింకంగా కనపడినా, శ్రీయుత 'కి' మాత్రం తన భయాన్ని దాచుకోలేకపోతున్నది. అదే తన భయాన్ని పత్రికల వారి ముందు వెలిబుచ్చింది.

ఏమైనా చాప్రుంచు వ్యతిరేకంగా నిలబడతానని ప్రధాని 'కి' అన్నారు.

తాజా వార్తలు

సైగాన్, ఏప్రిల్ 1

దక్షిణ వియత్నామ్ సైనిక ప్రభుత్వం నేపథ్యంలో సైగాన్‌లో ఏర్పాటు చేసిన జాతీయ రాజకీయ సమస్యపై ప్రధాన పక్ష సంస్థలు. రాజకీయ పార్టీలు బహిష్కరించి, 'కి' సైనిక ప్రభుత్వంపట్ల తమ వ్యతిరేకతను ప్రకటించాయి.

సైనికులుతా ఏర్పాటుచేసిన ఈ సమస్యను నిరసనగా హ్యూనగరంలో 20 వేల మంది, దానాంగ్‌లో 4 వేల మంది ప్రదర్శనలు జరిపారు.

ఇదిలావుండగా దానాంగ్‌లో ప్రదర్శన వ్యతిరేక ప్రదర్శనలను లాఠీచార్జీతోనూ సైనిక ప్రభుత్వం పంపిన దళాలతో సైనికబలం మరా నేటి తరుణం ఉపసంహరించుకోవలసింది.

ప్రధాన పక్ష సంస్థలు. రాజకీయ పార్టీల ప్రముఖులు లేకుండానే నేడు సైగాన్‌లో సైనిక ప్రభుత్వం తన 'జాతీయ రాజకీయ

(మిగతా 7 వ పేజీలో)

రొడీషియాతో గ్రీస్ వాణిజ్యం బంద్

ఉపాంట్‌పు లేఖ

బ. రా. స. ఏప్రిల్ 12

రొడీషియాతో అన్ని తరహాల ఆర్థిక వాణిజ్యాన్నంతటినీ తాను నిలిపివేసినట్లు గ్రీస్ ప్రభుత్వం నేడు బ. రా. స ప్రధాన కార్యదర్శి ఉపాంట్‌పు తెలిపింది.

రొడీషియా శ్వేతజాతి ప్రభుత్వంపై ఆర్థిక ఆంక్షలు విధించాలని గత సమావేశంలో భద్రతా సంఘం చేసిన తీర్మానానికి అనుగుణ్యంగా ఈ చర్యను గైకొన్నట్లు బ. రా. స. లోని గ్రీస్ ప్రతినిధివర్గం నేడు ఉపాంటుకు అందజేసిన ఒక లేఖలో పేర్కొన్నారు

గిరిజన సంక్షేమ సదస్సుకు ప్రధాని ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ఏప్రిల్ 17 న ఉదయపూర్‌లో ప్రారంభమయ్యే 8 వ గిరిజన సంక్షేమ మహాసభను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవం చేస్తారు.

రెండురోజులపాటు జరిగే ఈ మహాసభను శ్రీ మూర్తి రేడ్డి అధ్యక్షత వహిస్తారు.

సైగాన్‌లో పెద్ద ప్రదర్శనకు సన్నాహాలు

సైగాన్, ఏప్రిల్ 13

మొట్ట మొదటిగా దక్షిణ వియత్నామ్ బౌద్ధ మహాసంస్థ నాయకత్వాన రేపు సైగాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శన పెద్దఎత్తున జరుగనున్నది.

ఈ ప్రదర్శనను జయప్రదం చేసేందుకు బౌద్ధవిద్యార్థులు సన్నాహాలు చేస్తున్నారు.

సైగాన్ రేడియో స్టేషన్‌పై దాడి జరపటంలో ఈ ప్రదర్శన ముగియబడుతుందని భావించబడుతున్నది.

దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం నిషేధించిన కమ్యూనిస్టు రాజకీయ సమస్యలు సైగాన్ పట్టణ వీధుల్లో ప్రత్యక్షమయినవి.

బొంబాయి జాతీయ కార్మిక వివాదం :

బోనస్ సమస్యపై ఐ. యన్. టి. యు. సి. నాయకులతో మిల్లు యజమానుల చర్చలు

బొంబాయి, ఏప్రిల్ 13

బొంబాయి జాతీయ కార్మికులకు ఏప్రిల్ 15 లోగా బోనస్ చెల్లించకపోతే ఆరోజు నుండి నిరవధిక సమ్మె ప్రారంభించబడుతుందని గిర్నీకాంగ్రా యూనియన్ హెచ్చరించటంలో ఇప్పుడు ఐ. యన్. టి. యు. సి. నాయకులు మిల్లు యజమానులు కలసి సంప్రదింపులు అనే ఒక కొత్త తరహా నాటకాన్ని ప్రారంభించారు.

ఫిబ్రవరి 23 నుండి మార్చి 10 తేదీవరకు గిర్నీకాంగ్రా యూనియన్ నాయకత్వాన 2 లక్షలమంది జాతీయ కార్మికులు బోనస్ సాధనకై నిరవధిక సమ్మె జరుపుతూ వుండగానే. యన్. టి. యు. సి. నాయకులు మిల్లు యజమానులతో మిలాఖాతై సమ్మెను భగ్నం చేయాలని విఫలయత్నాలు సాగించిన సంగతి పాఠకులకు విదితమే. అట్టి ఈ ప్రయత్నాలు బోనస్ సమస్యపై ఈరోజు ముఖ్యమంత్రి నివాస గృహంలో మిల్లుయజమానుల సంఘ ప్రతినిధులతో సంప్రదింపులు ప్రారంభించారు.

కార్మిక సంఘాలు మిల్లు యజమానులు బోనస్ కమిషన్ నివేదికలో అత్యధికభాగాన్ని అమోదించారని, బోనస్ చెల్లించేందుకు కొంతవ్యయం ఇచ్చుటకు సిద్ధమని మాత్రమే యజమానులు కోరుతున్నారని, కాబట్టి మాత్రం ఈ సెల్వాపుతోగా బోనస్ చెల్లించాల్సిందేనని పట్టుబట్టు తున్నామని రాష్ట్రీయ మిల్‌మజ్దూర్‌సంఘ్ అనే జేబు సంస్థను నడుపుతున్న వీరు చెప్పుకున్నారు.

మిల్లు యజమానుల తరఫున శ్రీ అరవింద మదన్‌లాల్. రాష్ట్రీయ మిల్‌మజ్దూర్‌సంఘ్ కరుపున శ్రీ ఆనంద్ యస్. యస్. దేశాయ్, పి. ఆర్. పోషింగ్‌లు చర్చలలో పాల్గొన్నారు. సమావేశానికి రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ యస్. యం. లిమ్యేయీతా హాజరయ్యారు.

మిల్లు యజమానులు తమతోటాడు చర్చించినదానికి నిమిత్తం నేటి సాయంత్రం సమావేశం కాగలరని తెలుస్తున్నది.

విశాలాంధ్ర

కార్మికోద్యమ సమైక్యత

విశాఖలో నేడు ప్రారంభమౌతున్న ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు మహాసభ ప్రత్యేక పరిస్థితులలో జరుగుతున్నది.

ఇటీవలి కాలంలో ఆంధ్రలో కార్మికోద్యమం ఉరకలు వేస్తూ ముందుకు సాగుతున్నది. ముఖ్యంగా గత నెల 28 వ తేదీన రాష్ట్రవ్యాపితంగా జరిగిన ఆర్. టి. సి. కార్మిక సమ్మె, రాష్ట్ర కార్మికోద్యమ చరిత్రలోనేఅపూర్వమైన రీతిలో జయప్రదమైంది. కార్మికోద్యమానికి అండదండగా యస్. జి. వోలు, ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాపితంగా సంఘీభావం వ్యక్తం చేశారు. యస్. జి. వోల కోర్కెలకు పాక్షికంగా అంగీకరిస్తూ. ఆర్. టి.సి. కార్మికుల కోర్కెలను నిరాకరించి కార్మిక, మధ్యతరగతివర్గాలమధ్య అనైక్యతనుసృష్టించాలని ప్రభుత్వవర్గాలు చేసిన యత్నాలు విఫలమైనాయి.

కార్మికవర్గం, ఇతర పీడిత ప్రజల హక్కులకై జరిగే పోరాటాలకు కూడా మార్గదర్శకంగా ఉంటుందన్న వాస్తవం, ఈ పోరాటం సందర్భంలో ప్రత్యక్షంగా రుజువైంది.

ఆదర్శయజమానిగా ఉండవలసిన ప్రభుత్వం, తన క్రింద పనిచేస్తున్న కార్మికులకు బోనస్ సౌకర్యాలను నిరాకరిస్తున్నది ఆర్. టి. సి. కార్మికులకు, కరువుభత్యంకానీ, బోనస్‌గాని ఏదోఒకటి మాత్రమే ఇవ్వగలనని కార్పొరేషన్ అధ్యక్షుడు అవలంబిస్తున్న మొండివైఖరి ఫలితంగా ఆర్. టి. సి కార్మికుల కోర్కెలు నేటికీ తీరకుండా నిలిచిపోయాయి. తమ కోర్కెల సాధనకై తిరిగి పోరాటానికి ఆర్. టి. సి. కార్మికులు సన్నాహాలు చేస్తున్నారు.

లాభాలు వడంలేదని, స్టాకులు నిల్వపడి పోతున్నాయనే సాకుతో జౌళి మిల్లు యజమానులు దేశవ్యాపితంగా మిల్లులను మూసివేసి, కార్మికులను పని నుండి తొలగించి, కరువుభత్యంలో కోత పెట్టి బోనస్ సౌకర్యాన్ని నిరాకరించి, కార్మికవర్గంపై దాడి సాగిస్తున్నారు. ఆంధ్రలోని ఆదోని, గుంతకల్లు, కాకినాడల్లోని జౌళి మిల్లుల యజమానులు దేశవ్యాపితంగా మిల్లులను మూసివేసి, కార్మికులను పని నుండి తొలగించి, కరువుభత్యంలో కోత పెట్టి బోనస్ సౌకర్యాన్ని నిరాకరించి, కార్మికవర్గంపై దాడి సాగిస్తున్నారు. ఆంధ్రలోని ఆదోని, గుంతకల్లు, కాకినాడల్లోని జౌళి మిల్లుల యజమానులు నైతం ఇదే ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ఇందుకు నిరసనగా, ఆ యా ప్రాంతాల కార్మిక సంఘాలు పోరాడుతున్నాయి.

జౌళి పరిశ్రమలోనే కాదు, ఇతర అన్ని పరిశ్రమల్లోను ఇదే పరిస్థితి ఉంది.

యజమానులు సాగిస్తున్న దోపిడీకి ప్రభుత్వం ప్రోత్సాహమిస్తున్నది. కనీస వేతనసంఘాలు చేసిన సూచనలను యజమానులు అమలుజరుపక నిరాకరించినా ప్రభుత్వం పట్టించుకోవటంలేదు. కొన్ని పరిశ్రమలలో ప్రభుత్వం నియమించిన వేతన నిర్ణాయక సంఘాలు ఏనాటికీ తమ నివేదికలను బైటపెట్టడంలేదు. బీడీ కార్మికులు పెద్ద పెట్టున పోరాటాలు జరిపిసమీదటుగాని, ఆ పరిశ్రమకు వేతనసంఘాన్ని నియమించటానికి ప్రభుత్వం అంగీకరించలేదు.

ధరలను అదుపులో పెట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ధరల పెరుగుదలను తెక్కగట్టటంలో ఎంతో మోసం జరుగుతున్నది. ధరల పెరుగుదల కనుగుణంగా కరువుభత్యాన్ని ఇవ్వాలనే సూత్రాన్ని ప్రయోగించటం ఆమోదించలేదు.

ప్రభుత్వమూ, యజమానులూ పైన కార్మికవర్గ హక్కులను వెనుకబడిన రాష్ట్రం. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో కార్మికోద్యమానికి ప్రత్యేక శ్రద్ధ ఉంది. అయితోఉక్కుకర్మాగారస్థాపనకై నిపుణుల సంఘం సూచించిన విశాఖలో నేడు మహాసభ జరుగుతుండటం ఒక విశేషం.

కార్మిక వర్గాన్ని, రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న, ఈ అన్ని సమస్యలపైన ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభ మార్గదర్శకమైన నిర్ణయాలను చేయగలదనే విశ్వాసం ఉంది.

ఆర్థికరంగంలో మెలికలు, మలుపులు

ప్రజాతంత్రోద్యమం యొక్క బలం పెరుగుతూండడమూ, విధాన సమస్యలలో దాని జోక్యం పెరుగుతూండడమూ. పాలక వ్యవస్థలోవున్న పరస్పర వైరుధ్యాలూ ఇవన్నీ గత కొద్ది వారాల వ్యవధిలో ఆర్థిక విధానంలో తమాషాయైన మెలికలూ, మలుపులూ ఎన్నింటినో తీసుకవచ్చాయి.

ఔయంట్ స్టాక్ కంపెనీలకు మన దేశంలోని వ్యవసాయ క్షేత్రాలను వప్పచెప్పాలన్న విధానాన్ని మొదట తెచ్చింది. శ్రీ సి. సుబ్రహ్మణ్యం. అది అభివృద్ధి నిరోధకమూ, అర్థికంగా తెలివి 'హీనమూను. దానిని ఈ చేళ ప్రభుత్వం' ఆవరణీయంకాదు' అని త్రోసివుచ్చింది.

రూపాయ్ విత్తనాల ఉత్పత్తి కేంద్రాన్ని నిర్లాలకిచ్చిన కౌలును పంజాబు ప్రభుత్వం రద్దుచేసి కొన్నదని వార్త వచ్చింది.

భారత వాణిజ్య మండలుల సహాయ్య వారి అభిప్రాయాలను సమర్థిస్తూ ఆహారమంత్రీ. ఆయన సహచరులూ వ్యవసాయం కూడా ఒక 'వ్యాపారం' గావాలని కొన్ని నెలలపాటు ప్రకటనలు సాగించేరు. పెద్ద వ్యాపారస్థులు తమ పెట్టుబడులనూ, నేర్పరితనాన్నీ చూపి సమస్యల పరిష్కారానికి పూనుకుంటేమాత్రమే ఇది సాధ్యం- అన్నారు.

ఇందుకోసం బిర్లాలకూ, ఇతరులకూ వేలకొంది ఎకరాలను కౌలు కివ్వాలని తలంచారు. వానిని వ్యవసాయార్హమైన వానినిగా తయారు చేశారు. గరిష్ఠ ప్రమాణ విధులను వర్తింపుచేస్తేగు. భూములు లేని వారికి బంజర్లివ్వాలనే డిమాండ్లను తోసివేశారు.

జమీందారీ వ్యవస్థని మరో రూపంలో ప్రవేశపెట్టడం తప్ప ఇది వేరుకాదని కొందరువెప్పిన మాట నిజం.ఇదే గనక అమలు జరిగివుంటే భారతీయ గుత్త పెట్టుబడులకొరకూప్ప విజయం, పట్టణాలూ,పల్లెలలోని అభివృద్ధినిరోధకవర్గాలమధ్య సాన్నిహిత్యం బాగావృద్ధి పొందివుండేది.

ప్రజాతంత్ర వర్గాలజోక్యం

ప్రతిపక్షాలలోనూ, కాంగ్రెసులోనూ వున్న ప్రజాతంత్ర వాదులు జోక్యం పెట్టుకొని ఈ పథకాన్ని ఆపుచేయించారు. ప్రభుత్వం వెనకడుగు వేసేలాగ చేశారు. ఈ జోక్యం ఇప్పుడు మరింత సమర్థవంతంగా జరగాలి. భూ సంస్కరణల కనీస కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేటందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలి.

* బొకారో ప్రాజెక్టు విషయంలో ముందడుగు వెయ్యాలనే నిర్ణయం ఇటువంటిదే చేరొకపుదాహరణ. ఖర్చుతగిలించాలంటున్న వారిలోకొందరు సదుద్దేశపరులే. కాని వారు మంత్రివర్గంలోనూ పరిపాలన వ్యవస్థలోనూవున్న స్వతంత్రపార్టీ వాదుల మోసంలో పడిపోయారు.

సోవియట్ యూనియను కూడా భప్పులు పెరగరాదనే కోరుతున్నదనీ, అయితే అలాగని కర్మాగారం యొక్క ప్రధానముఖ్యమైన ఏర్పాట్లేవీ తగ్గించరాదనీ భారత దేశంలో తయారయిన పరికరాలు వుపయోగించవడం గమనార్హమనీ, భారమౌతున్నట్లు తెలుస్తూంది. పనిసాగుతున్న కొలదీ ఖర్చు తగ్గించాలనే ప్రయత్నం చేయవచ్చునని వారు భావించడం సరియైనదే.

1971 లో గాక 1970 నాటికే బొకారో కర్మాగార నిర్మాణం పూర్తి అయిపోవాలని నిర్ణయించారు. కోల్డ్ రోలింగ్ మిల్లుపూర్తి దానిలో ఒక భాగమే. మొదట అనుకున్న ప్రకారం అయితే కర్మాగారం పూర్తి అయిన 18 నెలల అనంతరమే దానిని ఎత్తుకోవాలని పథకం. ఈ విధంగా ముందే ఆపని పూర్తికావడం మన ఆర్థిక వ్యవస్థ కెంతో సహాయకారి.

అంస్యం అవుతూండటంవలన ఎంత ధనం నష్టపడుతున్నామో ఎందరికో తెలియదు. ఆస్యం చేసి ధ్వంసం చేస్తూండడం నయాపలసవాదులూ, భారత దేశంలోని వారి అనుయాయులూ అనుసరిస్తున్న ఒక విధానం.

బొకారోపనున్నచుట్టినట్లేననిపించింది ఒకదశలో, విధ్వంసకారులు ఈ విజయ సంరంభాన్ని గ్రహించిన ప్రజాతంత్రవాదులు బహుకొద్దిమంది.

సోవియటు నిపుణులుచూపిన నిర్లక్ష్య వైఖరీ, వారినేదో వుద్ధరిస్తున్నట్లు వ్యవహరించడం, వారి కాలం అంతా దుర్వ్యయం చేయడం, ఏప్రిల్ దాకా లోనే పనిపూర్తవుతుందనీ ఆశపడుతుందిలే అన్నట్లు కొందరు వినపనవ్వులు నవ్వుతోవడమూ - ఇవన్నీ తప్పిపోయిన ఆ ప్రమాదానికి సూచనలు.

భారతదేశానికీ, స్వయంపూర్ణ అర్థిక వ్యవస్థని నిర్మించుకొనేటందుకు వృద్ధి పొందుతున్న భారత సోవియట్ సహకారానికీ శత్రువులయినవారు పరాజయం పొందారు, కాని, ప్రజాతంత్రోద్యమం హెచ్చరికగావుండి విధ్వంస చర్యలు ఇంకా జరగకుండా జాగ్రత్తపడాలి.

* ప్రభుత్వరంగంలో దుర్గాపూర్, కొచిన్‌లో ఎరువుల ఫ్యాక్టరీలను తనపు తానుగా నిర్మించేటందుకు భారతప్రభుత్వం నిర్ణయించవడంలో ఏదో మెలిక కనబడుతుంది.

ఈ నిర్ణయాన్ని అర్థిక మంత్రి తెలియపరుస్తూ విదేశీ వ్యాపారులు పెట్టుబడిదారులూ భారత విషయమై

శ్రీ మొహిత్ సేన్

పట్టుపట్టకుండా ఆపదాని కీవర్యి ప్రభుత్వానికి తోడ్పడగలదన్నారు.

దుర్గాపూర్, కొచిన్ ఎరువుల ఫ్యాక్టరీలను సహాయం ఇవ్వకపోనిందిగా ప్రభుత్వం అమెరికా ఎయిడ్ అధికారులన్ని మొదట కోరింది.

మొదట సహాయం ఇవ్వడానికి వారు అంగీకరించారు. "ఎరువుల పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వరంగంమీద ఆధారపడవలసిన ప్రమేయంలేదు"—అని వారు తరవాత నిరాకరించారు. ఇది వట్టి బ్లాక్‌మెయిల్ తప్ప మేరుకాదు.

సోషలిస్టుల సహాయ వాగ్దానం

ఈ చేళ ఈ ప్రభుత్వరంగ ఎరువుల ఫ్యాక్టరీలను ప్రభుత్వం నిర్మిస్తుందని వినిపిస్తూంది. వాని నిర్మాణంలో చాలవరకు తూర్పు యూరపు దేశాలు సాయం చేస్తానన్నాయి. కొంతభాగానికి తమవద్ద నున్న విదేశీద్రవ్యం తోడ్పడుతుంది

*అంతేకాదు. ఈక్విటీషేర్లు కొద్ది మాత్రమే తమకున్నా గుజరాత్‌లోని పెట్రోకెమికల్ యూనిట్లు నాలుగింటిలో ఒక దానిని నిర్వహించేటందుకు అమెరికను గుత్త సంస్థలు హిరాత్సాహపరాలైనట్లే కోరాయి.

దుర్గాపూర్, కొచిన్ ఫ్యాక్టరీల విషయంలో తీసుకొన్నట్లే గుజరాత్ పెట్రోకెమికలు నిర్మాణానికికూడా తన స్వంత విదేశీ ద్రవ్యాన్నే వుపయోగించడానికి ప్రభుత్వం ఆలోచించవచ్చునని, ముఖ్యంగా ఈ కర్మాగారానికి ప్రత్యేకంగా పెద్దపెట్టుబడి అవసరం వుండకపోవచ్చునని మార్చి 31 నాటి హిందూలో వ్రాశారు.

ఎరువుల ఫ్యాక్టరీల విషయంలో అంత తొందర పడి మెత్తనిదిపోవడం ప్రభుత్వం తప్పు అని ఇప్పుడు స్పష్టమయింది. అరకొరగా, విదియపడుతూ తప్ప ప్రభుత్వం కాలు కూడదీసుకోవడానికైనా నిద్ధపడడం లేదు. ఈ అరకొర వెనుకంజబాటా ఎరువుల ఫ్యాక్టరీ ఒప్పందం గురించి కాంగ్రెసులోనూ, ప్రతిపక్షాలలోనూ వున్న ప్రజాతంత్రవాదులు చేసిన ఆందోళనకు ఫలితం మాత్రమే. ప్రస్తుత సందర్భంలో అంతకన్న తీవ్రమైన ఆందోళన అవసరం.

సోవియట్, ఇతర సోషలిస్టు దేశాలూ తాము చేసిన సహాయాన్ని వస్తురూపంలో తీర్చుపెట్టుచున్నాయి ఇతర పారిశ్రామిక దేశాలు కూడా అలాగే చేపట్టేటట్లు కోరవలసిందిగాప్రభుత్వానికి ఈఎత్రిక పలుమార్లు విజ్ఞప్తి చేసింది. "వ్యాపార రూపంలో సహాయం" అనే నినాదాన్ని భారత దేశం రీ-పోవాలి.

'ఇరాఫే సమావేశంలో ఇదే భావాన్ని, సమూహాయిషా ముందుకు తీసుకువచ్చం చాలా సంతోషం. దానిని సాధించేటందుకైతే వృద్ధిపొందుతున్న 77 దేశాలూ సమావేశం జరపాలనీ, ఒక సాధారణ కార్యక్రమాన్ని రూపొందించి పచ్చే ఉన్‌ర్డాడ్ (బరావ్యాపార, అభివృద్ధి సహవేళ) ముందుంచాలనీ ఆయన అన్నారు.

సమూహాయ్ సంతాపం

అభివృద్ధి పొందిన దేశాలు చాల భాగం. అంటే సామ్రాజ్యవాద దేశాలు ఉన్‌క్టాడ్ మొదటి సభ నిర్వయాంను అమలు జరపడానికి ఏమీ ప్రయత్నింపలేదని సమూహాయిషా సంతాపం తెలియజరచారు.

ఆ సమావేశంలో భారతదేశం నూచనను బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులు గట్టిగా వ్యతిరేకించారు. సోవియట్‌యూనియన్ సమర్థించింది. అయితే 77 దేశాల సమావేశం జరగవచ్చునుగాని సహాయ తీరుమానం వస్తురూపంలో జరగాలనే దానిమీద పట్టుపట్టక పోవచ్చుననే మాట వినవస్తూంది.

ఈ విషయాన్ని గురించి పట్టుదలపట్టి 77 దేశాల సహాయం సంపాదించేటందుకు పూనుకోవాలని ప్రజాతంత్రోద్యమం ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలిసుంది.

ఒకమూల ఈ మారిగిరిగా సమంజసములయిన ప్రతిపాదనలు చేస్తూనే, భారత దేశం ఆసియా అభివృద్ధి బ్యాంకు నేర్పరచాలని పట్టుపట్టిన వారిలో ఒకటయింది.

ఈ నూతన సంస్థ ఈ ప్రాంతంలో సహకారాలను వాడుకు చొరబడడానికి మరో సాధనంగా తయారు కావచ్చు. ఆసియా అభివృద్ధి బ్యాంకుకు తానిచ్చిన మూలధనం బలంతో అమెరికా దానిమీద అప్పుడే తన పెత్తనాన్ని నెలకొల్పుకొంది.

ఈ బ్యాంకులో దేశానికొక వోటు వుంటాలేగాని. ఇచ్చిన పెట్టుబడినిపట్టి వోట్లుండరాదని రష్యా పట్టుపట్టింది. దానిని అంగీకరించేటట్లు చేశ-దానికి ఇండియా మొదలయిన ఆసియా దేశాలు పట్టుపట్టక పోవడం ఆశ్చర్యకరం.

రెండోది-ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణాలిచ్చే పద్ధతి కూడా ప్రపంచ బ్యాంకు పద్ధతిలోనే వుంటుందనుకోవాలి.

డాలర్లు తెచ్చుకోవాలనే అభ్యాకరో ఆసియా దేశాలు మునిగివున్నాయనుకోవాలి. ఆసియా అభివృద్ధి బ్యాంకులో సరాసరి సంబంధాలు పెట్టుకొనేటందుకు సోవియటు, ఫ్రాన్సు, బర్మాలు నిరాకరించిన సంగతి గమనార్హం.

ఈ బ్యాంకు విషయంమీద పార్లమెంటులో కూలంకషమయిన చర్చ జరగాలి. దానిని గురించి ఇంతవరకు విశేషంగా ఆలోచన జరిగివుండలేదు.

(న్యూ ఏజ్‌నుంచి)

'మధ్యస్తమండల' సిద్ధాంతం చాటున

పెకింగ్ సాగిస్తున్న తతంగం

పాకిస్థాను బాసతో చైనా సఖ్యత

అమెరికన్ పాలకవర్గాల సంతసం

తూర్పు జర్మనీలోని తమ రోటి పోరుమలో నసేమిరా మాస్కో నిరాకరించే పశ్చిమ జర్మనీ ప్రభుత్వాధినేతలు చైనాలో అది నన్నిహిత సంబంధాలను పెంపొందించుకొంటున్న విషయాన్ని యూరప్‌లోని పరిశీలకులు అతి ఆశ్చర్యంగా గమనిస్తున్నారు.

పశ్చిమ జర్మనీ, చైనాల మధ్య జరిగే అనేక ఒప్పందాలు ఈ ఉభయ దేశాల మధ్య పెంపొందుతున్న సత్యతా సంబంధాలను నిశదం చేస్తాయి. పశ్చిమ జర్మనీ చైనాలో ఒక ఉక్కు కర్మాగారాన్ని నిర్మించటానికి ఒప్పందం జరిగింది.

పాకిస్తాన్ గుండా పశ్చిమజర్మనీ చైనా దేశపులకు సరాసరి ఆయుధాలను సరఫరా చేస్తున్నది. గత మూడు సంవత్సరాలనుండి ఈ ఉభయదేశాలు తమ మధ్య సంబంధాలు పెంపొందించుకుంటున్నాయి. ఉన్నత స్థానాల్లో వున్న చైనా దౌత్యోద్యోగులు పారిస్ నుండి తరుచు బాన్‌కు వెళ్ళి కలిసిరో వ్యవహరించే పశ్చిమ జర్మనీ రాజకీయ నాయకులతోను, పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థలతోను సంబంధాలు ఏర్పాటు చేసుకున్నారు.

పెట్టుబడిదారీ దేశాల మధ్యస్థమండలంలో క్రమంగా పశ్చిమ జర్మనీ చైనా సిద్ధాంతచేత్తలు అభివర్ధిస్తున్నారు. అమెరికా సామ్రాజ్యవాదులకు పశ్చిమ జర్మనీ రాజకీయ నాయకులకు మధ్య వ్యత్యాసంగలదని చెపుతున్నారు. పశ్చిమ జర్మనీని చైనావాసా విమర్శించటానికి ఎన్నడూ వూరుకోలేదు. చైనావారి ఈ వైఖరికి బాన్ రాజకీయ నాయకులు సంతోషం వ్యక్తంచేస్తూ తూర్పు జర్మనీ డెమొక్రటిక్ ప్రభుత్వంపై తాము కొనసాగించే దుష్ప్రచారంలో దీనిని వారు పూర్తిగా వినియోగించుకొంటున్నారు.

చైనా దౌత్యోద్యోగికి, పశ్చిమ జర్మనీ విదేశాంగశాఖ అధికారికి మధ్య జరిగిన ఒక సంభాషణను ఒక సంవత్సరం క్రితం పశ్చిమ జర్మనీలోని ఒక దినపత్రిక ప్రచురించింది. ఆ సంభాషణలో పశ్చిమ జర్మనీ సహాయం తమకు కావాలని. వర్తకంలోను, ప్రాజెక్టుల నిర్మాణంలోను పశ్చిమ జర్మనీకి తాము సౌకర్యాలు కలుగ జేస్తామని, సిద్ధాంతవిభేదాలతో పని లేదని, ఉభయ దేశాలు అర్థిక సమస్యలలోను పరస్పరం లాభం చేకూర్చే రంగాలలోను సహకారం నెరపుకోవాలని చైనా దౌత్యోద్యోగి అన్నారు.

ఈ ఉభయ దేశాల మధ్య సత్యత ఎంత వరకు పెంపొందింది ఈ దిగువ ఉదహరించే వర్తక ఒడంబడికలద్వారా గ్రహించవచ్చు.

చైనా ప్రభుత్వం పశ్చిమ జర్మనీలోని డెమాగ్ తయారీ పశ్చిమ యూరోపియన్ సంస్థలతో చేసుకున్న ఒక ఒడంబడిక ప్రకారం అవి చైనాలో 150 మిలియన్ డాలర్ల వ్యయం రాగల ఒక ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి పెట్టడానికి అంగీకరించాయి. ఈ ఒడంబడికలో పశ్చిమ జర్మనీ వాటా 350 మిలియన్ మార్కులు (87.5 మిలియన్‌డాలర్లు). డెమాగ్ సంస్థకు పెకింగ్‌కు మధ్య జరిగిన ఈ ఒడంబడికకు ఫ్రాన్సులో ఎల్‌హార్డ్ మంత్రివర్గం గత మార్చి 15 న తన అంగీకారాన్ని తెలియజేసింది. డెమాగ్ సంస్థకు 5 సంవత్సరాల రుణ గ్యారంటీని కూడా మంజూరు చేసింది.

పశ్చిమజర్మనీ ఎలక్ట్రానిక్ పరిశ్రమ ఏ. ఇ. జి. తో చైనా ఒక రుణఒప్పందాన్ని చేసుకొంది. ఈ ఒప్పందంక్రింద అది చైనాకు 150 మిలియన్ మార్కుల రుణసౌకర్యతో ప్రత్యేక వార్తాప్రసారాల పరికరాలను తయారుచేసి సప్లయి చేయటానికి అంగీకరించింది.

పెద్ద పెద్ద ట్రక్కులు, బుల్‌డోజర్లు, రోడ్లనిర్మాణ యంత్ర సామగ్రులు, మోటారు కార్లు మొదలగునాటికొరకు హెచ్‌డీకంపెనీతో చైనా మరొక పెద్ద ఒప్పందాన్ని చేసుకొంది.

విద్యుత్ పరికరాల సప్లయికొరకు సీమన్ ట్రస్టుతో మరొక ఒప్పందం జరిగింది.

పశ్చిమ జర్మనీ ప్రోకను హాన్స్‌జోకిమ్ షిడెన్సనర్‌తో చైనా గత నవంబరు నెలలో చేసుకున్న ఒప్పందం అన్నిటికంటే పెద్దదే గాక చాలా ముఖ్యమైంది. నాటో అంక్షలను ధిక్కరిస్తూ మోసంచేస్తూ ఇతడు చైనాకు యుద్ధ పరికరాలను, విమానాలను అమ్ముతున్నాడు. ఇతడు టి-28 రకం విమానాలు20 టి. 33 రకం విమానాలు 20, రవాణాకు సంబంధించిన డిసి - 6 రకం విమానాలు 20 చైనాకు అమ్మటానికి కాంట్రాక్టు జరిగింది. వీటి నికరు చాలా తక్కువరకు కూడా చైనాకు సప్లయి చేస్తున్నాడు. ఈ విమానాలు నాటోకు అమెరికా సప్లయి చేసినవి.

ఈ విమానాల్లో అన్నిరకాల ఉపయోగ పడేవి వున్నాయి. బాగా ఎత్తుకు ఎగురగలిగేవే గాక, అటంబాంబులను సైతం మోసుకు పోయేవి విమానాలు కూడా వున్నాయి.

ఈ ఒప్పందాలు గాక ప్రస్తుతం కంపెనీతో ఆయుధాల సప్లయి కోసం ఒక ఒప్పందం చేసుకోటానికి చైనా ప్రస్తుతం రహస్య మంతనాలు కొనసాగిస్తూ వుంది.

నాటో ఆంక్షలను ధిక్కరించి పశ్చిమ జర్మనీ చైనాకు ఈ విధంగా విమానాలను ఆయుధాలను సరఫరా చేస్తూ వున్నా అమెరికా మాత్రం ఏ విధమైన అభ్యంతరాన్ని చెప్పకపోవటం చాలా ఆశ్చర్యంగా వుంది. పశ్చిమ జర్మనీ చైనాకు చేసే ఈ సరఫరాలను ఆపుచేయటానికి తాము చేసేది ఏమీలేదని కూడా వారం రోజులక్రితం వాషింగ్టన్ అధికారులు అన్నారు.

భారత-పాకిస్తాన్‌లమధ్య పోరాటం జరుగుతున్న రోజులలో పశ్చిమ జర్మనీ ఆయుధాలు పాకిస్తాన్‌కు సరఫరా జరుగుతూ వున్నప్పుడు కూడా అమెరికా ఇదే వైఖరిని అవలంబించింది.

చైనాకు జరిగే ఈ సరఫరాల విషయం ఎటువంటి అభ్యంతరాన్ని తెలపకపోవటమే గాక మరొకరకంగా మౌనంతో అంగీకారాన్ని తెలియజేస్తున్న అమెరికా 1963లో సోవియట్ యూనియన్‌కు, పశ్చిమ జర్మనీలోని ఒక వ్యాపారసంస్థ ఉమ్కితో తయారుచేసిన కొన్ని నూనె గొట్టాలను సరఫరా చేయటానికి ఒప్పందం చేసుకున్నప్పుడు తన తీవ్ర అసమ్మతిని తెలియజేసింది. ఓల్గానుండి తూర్పు జర్మనీకి, చెకోస్లావేకియాకు ట్రాన్స్ యూరోపియన్ ఆయిల్ పైప్‌లైను వేయటానికి ఈ ఉక్కు గొట్టాలు సరఫరా ఉద్దేశింపబడింది. చైనాతో ఒప్పందం చేసుకున్న డెమాగ్, తదితర సంస్థలతోనే ఈ కాంట్రాక్టు జరిగింది. అమెరికా చేసిన గట్టి వత్తిడి ఫలితంగా పశ్చిమజర్మనీ ప్రభుత్వం ఈ కాంట్రాక్టు రద్దుకు ఈ సంస్థలను బలవంతం చేసింది.

పశ్చిమజర్మనీసంస్థ రష్యాకు సరఫరా చేయ సంకల్పించిన ఈ ఉక్కు గొట్టాలను "కేలన్ సైనికావసర పరికరాలు"గా అమెరికా అభివర్ణించింది. అయితే ఇప్పుడు చైనాకు పశ్చిమజర్మనీ సరఫరాచేస్తున్న ఆయుధాలు, విమానాలు, తదితర సామాగ్రులనుమాత్రం అతి ముఖ్యంకాని సరుకులుగా వర్ణిస్తున్నారు.

చైనాతో వర్తక ఒడంబడికలు చేసుకోటానికి పశ్చిమజర్మనీలోని ఒడా పెట్టుబడిదారులు ఇప్పుడు ఒకరితో ఒకరు పోటాపోటీలు పడుతున్నారు.1963వ సంవత్సరంలో పశ్చిమ జర్మనీనుండి చైనాకు జరిగిన ఎగుమతులు గతంకంటె రెట్టింపుకు పైగా జరిగాయి. ఇదే సమయంలో గత సంవత్సరం పశ్చిమ జర్మనీ, చైనా రెండు దేశాలూకూడా దక్షిణాఫ్రికాతో తమ వర్తకాన్ని బాగా అభివృద్ధి చేశాయి.

పశ్చిమ జర్మనీ తన సరఫరాలను పాకిస్తాన్‌కు, చైనాకు రెండు మార్గాలద్వారా చేస్తున్నది. ఒకటి సముద్రమార్గం, రెండవది విమానాలద్వారా ఈ సరఫరాలు జరుగుతున్నాయి. సముద్రమార్గంద్వారా చున్‌కుండి లిస్బన్-కేపటౌన్‌లగుండా దక్షిణాఫ్రికాను చుట్టి ఓడలు కరాచీకి చేరుతున్నాయి. అక్కడినుండి తూర్పు చైనా దేవులకు పంపుతున్నాయి. పశ్చిమ జర్మనీ సూయెజ్ కాలువగుండా దూరప్రాచ్య దేశాలకు అయిన సామగ్రిని సరఫరాచేస్తూ వుండేది. ఈమధ్య ప్రభుత్వం సూయెజ్ కాలువగుండా ఈ రవాణాను అరికట్టడంతో చుట్టూ తిరిగివచ్చే ఈ రెండవ సముద్ర మార్గం ద్వారా పశ్చిమ జర్మనీ తన సరఫరాలను కొనసాగిస్తూవుంది. విమానాల ద్వారా చేసే సరఫరాలు టర్కీగుండా రావల్పిండికి అక్కడినుండి పెకింగ్‌కు చేరుతున్నాయి.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం కమ్యూనిస్టులని నిషేధించింది. అక్కడి కమ్యూనిస్టులు చాలా కష్ట పరిస్థితుల్లో పనిచేస్తున్నారు. వీరు చైనాను, పశ్చిమ జర్మనీకమ్యూనిస్టులుగా మారుతూ, పశ్చిమజర్మనీ ఎంతో చూచి విస్తుపోతున్నారు. ఈ ఉదంతం రెండు వ్యవస్థల మధ్య అవగాహన

(మిగతా 8 వ పేజీలో)

విజయవాడలో మాక్‌మన్ కంపెనీ పని నిలుపుదల

అక్రమ తొలగింపులు; కోర్కెల నిరాకరణ ఫలితంగా వివాదం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 13

విజయవాడలోని మాక్‌మన్ కంపెనీ యజమానులు గత నెల 16 వ తేదీనుండి తమ కంపెనీలోని పనివారి నందరిని పనికి రానివ్వకుండా నిరాకరించుతున్నారు. ఎట్టి నోటీసు, విచారణ లేకుండా కొంతమంది పనివారిని తొలగించటంపట్ల కార్మికులు తమ నిరసనను తెలిపారు.

పైగా పాలనాలంగా పనిచేస్తున్న తాత్కాలిక నిబ్బందిని తగ్గించి, వర్కునెంటు పని వారిచేత విపక్షణా రహితంగా ఏ పని చెబితే, ఆ పని చేయాలని, అంతేగాని రిజిష్టరులో నమోదు చేయబడిన విధంగా గాక, కార్మికులపై పట్టు విడుదలగా నిర్బంధించటంతో కార్మికులునిరాకరించారు. దీనిరోయజమానులు అయితే "మాట అక్కర్లేదు. బయటికిపొండి" అని కార్మికులను పనులనుండి పంపివేసి, పని లేకుండా చేసినారు.

గత 8 నెలలుగా జీత, భత్యాలు పెంచాలని వర్కర్సు యూనియన్ చేస్తున్న ఆందోళనను తెక్కచేయక, కాలయాపనచేస్తూ, కార్మికుల కోర్కెలను అమోదించుటకు యజమానులు నిరాకరించటంతో కార్మికులు విసిగివేసారి మార్చి 1 వ తేదీన సమ్మె నోటీసు యివ్వక తప్పలేదు. నోటీసు యివ్వటంతో యజమానులు ఏ విధంగానైనా కార్మికుల ఐక్యతను చెడగొట్టాలని, భయపెట్టాలని ప్రయత్నాలుచేసి, కొందరిని అక్రమంగా తొలగించినారు, మార్చి 14 వ తేదీన స్థానిక లేబరు ఆఫీసరుగారు సమ్మె నోటీసు పరిస్థితి కారణమయిన కోర్కెల విషయంలో కన్సిలియేషన్ ప్రారంభించినా, యజమానులు ఆ సమావేశానికి రామూనికి నిరాకరించారు. క్యాజుయల్స్‌తోసహా అందరిని పనిలోకి తీసుకోవాలని, అక్రమంగా తొలగించిన వారిని వెంటనే పనిలోనికి తీసుకోవాలని, పని నిలుపుదల చేయించిన కాలానికి జీతం యివ్వడం, జీత భత్యాలు పెంచాలని, పట్టుదలతో, బిక్కతలో, ప్రశాంతంగా కార్మికులు ఆందోళనను కొనసాగించుతున్నారు. పట్టణంలోని సోదర కార్మికసంఘాల వారుహాన్ మన్ కార్మికులపట్ల సంఘీభావాన్ని ప్రకటించాలని, కార్మికులకోర్కెలు ఆమోదింపచేయవలసిందిగా ప్రభుత్వంపై వత్తిడి తేవాలని యూనియన్ విజ్ఞప్తిచేస్తూంది.

నల్లగొండ కాలేజీ లెక్చరర్‌పై దురాగతం

నల్లగొండ, ఏప్రిల్ 12

నల్లగొండ ప్రభుత్వ కళాశాలలో అసిస్టెంట్ ఫిజిక్స్ లెక్చరర్ శ్రీ వై. బాపయ్య ఎమ్.ఎస్.సి.పై నేటి మధ్యాహ్నం బస్‌స్టాండు వద్దనున్న మద్రాసు కేఫ్‌లో కొంతమంది దురాగతం జరిపినారు. అంతకుతరోజున జిల్లా పరిషత్ ఆఫీసు చెనుకనున్న ఆయన యింటిని చుట్టుముట్టి కొట్టడానికూడా ప్రయత్నించారు. రని, 11 వతేదీనజరిగిన పరిణామాలు కొందరు విద్యార్థులు చేస్తున్న కాపీలను పట్టుకొన్నారన్న కక్షతో ఆ విద్యార్థులు స్థానిక రౌడీల మద్దతుతో యీ విధంగా చేశారని తెలుస్తూంది. యీ విషయం ప్రిన్సిపాల్‌కు, పోలీసు అధికారులకు రిపోర్టు చేసినప్పటికీ వారికి క్షేత్రపాలులుగా పనిచేస్తున్న లెక్చరర్లకు తగు రక్షణ యివ్వబడలేదనీ, అందుచేత పరీక్షకిరౌరులుగా తమ బాధ్యతలను నిర్వహించడానికి శ్రీ బాపయ్య మరికొందరు లెక్చరర్లు ప్రిన్సిపాల్‌కు తెలియపరచి వట్టణం నుండి వెళ్ళిపోయారని తెలుస్తుంది.

వెనుకబడిన రాష్ట్రం. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో కార్మికోద్యమానికి ప్రత్యేక శ్రద్ధ ఉంది.

అయితోఉక్కుకర్మాగారస్థాపనకై నిపుణుల సంఘం సూచించిన విశాఖలో నేడు మహాసభ జరుగుతుండటం ఒక విశేషం.

కార్మిక వర్గాన్ని, రాష

చరిత్రాత్మక మహాసభకు ఆతిథ్యమిస్తున్న విశాఖ కార్మికోద్యమం

1930 నాటికే విశాఖపట్టణంలో ప్రకృతినిచ్చిన హార్బర్ నిర్మాణం పూర్తి గావడం, నెల్లిమర్ల, చిట్టివలసలో జూట్ మిల్లులు, తదనంతర తుమ్మపాల, పేటిపాక్టరీలలో వందలాదిమిల్లులు నెలకొల్పబడటంతో విశాఖజిల్లాలో పారిశ్రామీకరణకు నాంది ప్రస్తావన జరిగింది. 1940 నాటికి విశాఖ షిప్‌యార్డు నిర్మాణం, 1950 లో కాస్టిక్ సోడాఫ్యాక్టరీగా నిర్మాణం, 1941 లో టిన్ హోర్డింగ్ ప్లాంట్ నిర్మాణం, యూనాకు ఎరువులఫ్యాక్టరీ నిర్మాణములతో విశాఖపట్టణం అత్యంతాధునిక పరిశ్రమలకు కేంద్రమయింది. ఇదిగాక కొత్తగా టిన్ స్మెల్టర్, పాలిషిన్, ప్లాస్టిక్ పరిశ్రమలు నెలకొల్పబడ్డాయిన్నాయి. ఈ మధ్యనే మరో రెండు జూట్‌మిల్లులు, మరో రెండు వందలాదిమిల్లులు. యింకా అనేక యితర చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి.

ఇదిగాక వేలాది కార్మికులు పనిచేస్తున్న పైల్వేకేంద్రం. పెద్దమార్షలింగ్ యార్డు, డీజిల్ లోకోషెడ్, పి. టి. కె. రైల్వే వర్క్షాప్ నిర్మితమయ్యాయి. బస్ రవాణా బాగా అభివృద్ధి అవటంవల్ల జిల్లాలో వందలాది బస్ కార్మికులు కూడా ఉన్నారు. అలాగే ప్రాముఖ్యమైన మాడ్ఖండ జలవిద్యుత్ కేంద్రం పరిశీలనగా పరిశ్రమలను మెరుగుపరచుకొనుటకు పోరాడిన కింగ్‌డార్కి హాస్పిటల్ కార్మికులను పోలీసులు ఇల్లిల్లు గాలింపజేసి లాఠీచార్జి చేసారు. దీనిపై ఆవరణలో కాంగ్రెసు నాయకులు వర్గసాధనకన్న సిద్ధాంతం ఎట్టిదో కార్మికులు తమకూడారు. తత్ఫలితంగా జిల్లా మొత్తంమీద కార్మికులలో వర్గచైతన్యం పెంపొందవ నారంభించినది. 1937-41 సం॥ మధ్య కాలం కమ్యూనిస్టులపైకు అకర్షింపబడుతూ వచ్చారు. కమ్యూనిస్టు నాయకులైన కామ్రేడ్సు రామలింగయ్య, భద్రం, విజయకుమార్‌లు చిత్తశుద్ధిగా కార్మిక శ్రేయస్సు కోసం పనిచేసే నాయకులుగా గుర్తింపబడుతూ వచ్చారు.

1939 లో ప్రారంభమైన రెండవ ప్రపంచ యుద్ధం 1942 నాటికి భారతదేశ సరిహద్దులు వ్యాపించి, 1942 ఏప్రిల్‌లో విశాఖపట్టణంలో బాంబులుపడి 21 మంది హార్బర్ కార్మికులు బలిగావటం. ఆనాటికి వారికి నాయకత్వం వహిస్తున్న మితవాద నాయకులు తమను మరి పారిశోషణతో తమ సంఘానికి అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు చెందిన కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ విజయకుమార్‌ని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అదే సంవత్సరంలో చిట్టివలస జూట్ కార్మికులూకూడా కాంగ్రెసు



రచయిత

వై. విజయకుమార్

డిక్లైన్ చేసింది. 1947 ఆగస్టులో వీరు తిరిగి మరలా చేరుకున్నారు.

1948-51 దమన విధానం

1947 ఆగస్టులో స్వాతంత్ర్యం వచ్చింది. అధికారం దాతీయ పెట్టుబడిదారీ వర్గానికి హస్తగతమయింది. తమ ప్రజావ్యతిరేక విధానాలను కప్పిపుచ్చు కునేందుకుప్రభుత్వం అనాడు ఇండియా మీద ఆధిపత్యం అగ్రగామిగా ఉండి పనిచేస్తున్న కమ్యూనిస్టులను, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకత్వాన్ని తీవ్ర నిర్బంధాలకు గురి చేసింది.

విశాఖజిల్లాలో అ॥ భా॥ ట్రే॥ యూ॥ కాం॥ నాయకత్వానకల కార్మిక సంఘాన్నింటిపైన తీవ్రమైన దాడిని సాగించింది. కామ్రేడ్సు రామలింగయ్య, విజయకుమార్, వల్లభరావు, భద్రమూర్తిశర్మ, సి. ఆర్. వల్లభన్, సాందమూర్తి మొదలగు కార్మికనాయకులను డిటైన్ చేసింది. కామ్రేడ్సు భద్రం, లచ్చన్న మొదలగువారు రహస్య జీవితంగడప వలసి వచ్చింది. చిట్టివలస కార్మికసంఘానికిచెందిన 93 మంది కార్యకర్తలపై కేసులు బనాయించి శిక్షించింది. శిక్ష పూర్తిచేసుకొనే వారిలో 62 మందిని డిటైన్ చేసింది. హార్బర్‌లో 4 గురు కార్యకర్తలను, షిప్‌యార్డు కార్మిక సంఘానికి చెందిన 12 మంది కార్యకర్తలను డిటైన్ చేసింది.

ఒకవైపున యీ దమన నీతి సాగిస్తూనే రెండవవైపున 1943 లో కాంగ్రెసు చేజారి సంస్థగా నిర్మింపబడిన జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకులద్వారా జిల్లాలోని కార్మిక సంఘం నన్నిటిని స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నం సాగింది. చిట్టివలస, షిప్‌యార్డులలో వారు కొంతవరకు తాత్కాలికంగా కృతకృత్యులయ్యారు. కాని కార్మికుల అభిమానాన్ని చూరగొనలేకపోయారు. ఎక్కువ కార్మిక సంఘాలు అనాటికి సోషలిస్టు పార్టీకి

శ్రీ కె. గురుమూర్తి

చెందిన శ్రీ వి. యస్. మల్లికార్జునరావు నాయకత్వాన్ని స్వీకరించాయి.

1952 అనంతరం దశ

1951 నాటికి ప్రభుత్వం కార్మికనాయకులను, కార్యకర్తలను జైళ్ళ నుండి విడుదల చేసింది. రహస్యంగా తన్న నాయకులు బయటికి వచ్చారు. తిరిగి తమ నాయకులు తమ పద్ధతిలోనే కార్మికులు క్రమంగా యితర నాయకులనుకోలుగింది అ. భా. ట్రే. యూ. కాం. కు చెందిన నాయకులనువ్యతిరేకించారు. చిట్టివలస కార్మిక సంఘానికి తిరిగి కామ్రేడ్స్ విజయకుమార్, వల్లభరావులు అధ్యక్ష కార్యదర్శులయినారు. హార్బర్ కార్మిక సంఘానికి కామ్రేడ్ విజయకుమార్ అధ్యక్షులు



యంత్రాలు అమర్చే విభాగం

విద్యుత్శక్తి పరిశ్రమ బాగా పెంపొందింది. మైనపెప్పిన పరిశ్రమలలో పాటు జిల్లాలోని ముఖ్య పట్టణాలైన విశాఖపట్టణం, విజయనగరం, అనకాపల్లి నగరాలలో వందలాది రిక్షా, మునిసిపల్, హాస్పిటల్, అల్యూమినియం కర్మాగార కార్మికులున్నారు.

జిల్లాలో యీనాడు కీలకమైన ఆధునిక పరిశ్రమల్లో పనిచేసే కార్మికులే దాదాపు 50,000 మంది వరకు ఉన్నారు.

కార్మికోద్యమం ప్రారంభదశ

1930-32 లలో నడిచిన జాతీయోద్యమం విఫలం కావడంలో కాంగ్రెసులోని యువకులలో తీవ్ర అసంతృప్తి, చర్చలు జరుగుతూ వచ్చాయి. కొంతమంది యువకులు సోషలిస్టు విధానమొక్కటే భారతదేశ విముక్తికి, ప్రజా శ్రేయస్సుకు తోడ్పడగలదని భావించారు. ఆవిధంగా విశాఖ జిల్లాలో అనాడు సోషలిస్టు అతివాదధోరణిలో ఆకర్షింపబడిన శ్రీయుతులు వి. వి. గిరి, అబ్బూరి రామకృష్ణారావు, కనుకాకరం సుబ్బారావు, పెమ్మరాజు వెంకట్రావు ప్రభృతులు కార్మికోద్యమ నిర్మాణానికి పూనుకున్నారు.

1933 నాటికి వారికృషి సఫలమయింది. శ్రీ యం. వి. కృష్ణారావు అధ్యక్షుడుగా హార్బర్ కార్మిక సంఘము, శ్రీ కనుకాకరం సుబ్బారావు అధ్యక్షులుగా చిట్టివలస లేబర్ యూనియనూ, శ్రీ పెమ్మరాజు వెంకట్రావు అధ్యక్షులుగా నెల్లిమర్ల కార్మిక సంఘమూ నిర్మింపబడ్డాయి. ఇదే కాలంలో శాస్త్రిగ్రేడ్ కార్మిక సంఘంలో భాగంగా జిల్లాలోని గ్రేడ్ కార్మికులు తమ సంఘాలు నిర్మించుకుని జీవన పరిస్థితులను మెరుగు పరచడానికోసం పోరాడటానికి దీక్ష వహించారు. దీనిలో విశాఖజిల్లాలో పైన చెప్పిన సంఘాలే గాక మునిసిపల్, హాస్పిటల్, తదితర కార్మికుల సంఘాలు కమ్యూనిస్టుల నాయకత్వాన నెలకొల్పబడ్డాయి.

పోరాట వెల్లువ

1945 నెప్టెంబర్‌లో యుద్ధం ముగసింది. జాతీయోద్యమం భారత జాతీయ సైన్యం (ఐ. ఎన్. ఎ.), నావికుల తిరుగుబాటు పరైరాలు రూపంలో తీవ్రస్థాయికి చేరింది. యుద్ధ కాలములో పెరిగిపోయిన కష్టాల మూలంగా కార్మికులలో పేరుకున్న అసంతృప్తి యుద్ధం ముగియగానే ఉప్పుమ్మడిగా ఉధృత పోరాట రూపం ధరించింది. యూకో భారతదేశంలో కార్మికవర్గం వేతనాల హెచ్చింపు, కరువు భత్యం, పనివర్జితులు మెరుగుపరచుకోసం సాగించిన వీరోచిత పోరాటాల అనుగు దాతులలో విశాఖ కార్మికవర్గంకూడా నడిచింది.

ఈసారి షిప్‌యార్డుకార్మికులు 1945 లో రిక్రెయిట్‌మెంటుకు వ్యతిరేకంగా చేసిన 7 రోజుల స్ట్రైయిక్ సమ్మె, 1946 లో జీతాల స్కేళ్ళ మెరుగుపరచుకోసం చేసిన 15 రోజుల సమ్మె, 1947 లో జీతాలు, కరువుభత్యం మెరుగుపరచుకోసం చేసిన 8 నెలల 15 రోజుల సమ్మె, అలాగే 1944 ఏప్రిల్‌లో చిట్టివలస కార్మికుల ఆకలియాత్ర, 1945-46 లలో వారు జరిపిన అనేక సమ్మె పోరాటాలు, 1946 లో హార్బర్ కార్మికులు 42 రోజుల సమ్మె, రాష్ట్ర మునిసిపల్ సమ్మెలో భాగంగా జిల్లాలోని మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రముఖంగా పేర్కొనదగినవి. ఈ సమ్మె పోరాటాలలో అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకత్వం అనేక రకాల నిర్బంధానికిగురిచేయబడింది. కాని ఉద్యమం మాత్రం నిరాఘాటంగా ముందుకుసాగింది.

1947 జనవరిలో ప్రకాశం మంత్రివర్గం రాష్ట్రవ్యాప్త దమననీతిలో భాగంగా అనాటి మొత్తం విశాఖజిల్లాలోని సంఘటిత కార్మికోద్యమానికి దాదాపు ఏకైక నాయకులుగా తయారైన అ॥భా॥ట్రే॥యూ॥ కాం॥ నాయకత్వాన్ని దెబ్బతీసే దృష్టితో కామ్రేడ్సు విజయకుమార్, భద్రం, వల్లభరావులను

మన రాష్ట్ర పారిశ్రామిక వ్యవస్థలో కీలకమైన స్థానంలోవున్న విశాఖపట్టణం రాష్ట్రకార్మికోద్యమ చరిత్రలోని ఒక ప్రముఖ ఘట్టంలో జరుగుతున్న ఏ. ఐ. టి. యు. సి. నాల్గవ మహాసభకు ఆతిథ్యమిస్తున్నది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ వై. విజయకుమార్, విశాఖపట్టణం, జిల్లా కార్మికోద్యమం పుట్టుపూర్వోత్తరాలనూ, నేటిస్థితినీ, భవిష్యత్తులో ఉద్యమాభివృద్ధికి గల అవకాశాలనూ వివరిస్తూ యీ వ్యాసం రాశారు.

రచయిత రాష్ట్ర కార్మికోద్యమ ప్రముఖుల్లో ఒకరు. విశాఖ కార్మికోద్యమ నిర్మాణంలో ఒకరు కార్మికోద్యమంపైనా, కార్మికోద్యమానికి మార్గ దర్శకంగా వుండేవిధంగా, రాజకీయ ఆర్థిక, సిద్ధాంత సమస్యలపైన అనేక పుస్తకాలు రాసిన వారాయన.

మనగా, తిరిగి ఎన్నికయ్యారు. హార్బర్ కార్మిక సంఘానికి కామ్రేడ్సు భద్రం, గురుమూర్తి అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. వీరి నాయకత్వాన తర్వాత 1952లో ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘ నిర్మాణంకూడా జరిగింది. అలాగే జిల్లాలోని అనేక యితర కార్మిక సంఘాలను. అ. భా. ట్రే. యూ. కాం. నాయకత్వంలోనికి తెచ్చి ఎన్నుకోబడింది. 1952 జనవరి ఎన్నికలలో కార్మికులు ఎన్నుకోబడుతూ యున్న విశాఖపట్టణం రెండవ అసెంబ్లీ నియోజక వర్గం నుండి



విశాఖ హిందుస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న ఒక ఓడ

కామ్రేడ్ భద్రం ఎన్నికయ్యారు. 1955 లో షిప్‌యార్డు కార్మిక సంఘానికి, హార్బరు కార్మిక సంఘానికి అధ్యక్షులుగా ఆయన ఎన్నికయ్యారు.

1953 లో షిప్ యార్డులో 800 మంది కార్మికుల రిట్రెంచ్ మెంట్‌కు వ్యతిరేకంగా బ్రహ్మాండమైన సమ్మె 23 రోజులు నడిచింది. ఈ సమ్మె సందర్భంలో విశాఖలోని కార్మికవర్గం యావత్తూ ప్రదర్శనలద్వారానూ, మీటింగులద్వారానూ అపూర్వ సంఘీభావాన్ని ప్రకటించింది. ఈ సంఘీభావం త్వరలోనే కార్యరూపం ధరించి 1954 ప్రారంభంలో విశాఖలోని దాదాపు అన్ని కార్మికసంఘాలు కలసి రాజకీయ అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా ఐక్య పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్‌ను నిర్మించుకున్నాయి. దానికి అధ్యక్షులుగా శ్రీ బి. యస్. మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులుగా కామ్రేడ్ విజయకుమార్, తదనంతర కొంతకాలానికి కార్యదర్శిగా కామ్రేడ్ భద్రమూర్తిశర్మ ఎన్నికయ్యారు. పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ కొన్ని సంవత్సరాలపాటు విశాఖ కార్మికులకు ఏ యిబ్బందివచ్చినా అదుకుంటూ ప్రశంసనీయమైన పాత్రను నిర్వహించింది. దీని నిర్వహణలో అ.భ.ట్రే.యూ.కాం. నాయకత్వం ప్రముఖపాత్ర నిర్వహించింది.

1954 లో కాస్టిక్స్ సూనెపట్టి కర్మాగారం ప్రారంభమయింది. 1956 లో యీ కర్మాగారంలో నిర్మాణ కార్మికుల సంఘం కామ్రేడ్సు భద్రం, సన్నాయిరావులు అధ్యక్ష, కార్యదర్శులుగా నిర్మింపబడి అమెరికన్ అధికారులకు వ్యతిరేకంగా బ్రహ్మాండమైన సమ్మె పోరాటాన్ని నడిపి విజయాన్ని సాధించింది.

1955 నుండి ఈనాటివరకు విశాఖ కార్మిక వర్గం అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకత్వాన అనేక పోరాటాలను నడిపింది. వీటిలో 1956 ఏప్రిల్‌లో యూనియన్ కార్యకర్తల బర్తరఫుకు వ్యతిరేకంగాను, యితర కోర్కెలకొరకు హాస్పిటల్ కార్మికులు జరుపుతూనే సాగించిన 8 రోజుల సమ్మె, కామ్రేడ్ భద్రం నిరాహారవ్రతమూ

శ్రీ యం. భద్రమూర్తిశర్మ

దోసన్ యిచ్చాలనే కోర్కెలపైన విశాఖపట్టణంలోని 23 కార్మిక సంఘాల సంయుక్త యాజమాన్యాన బ్రహ్మాండమైన ప్రదర్శన జరుపబడింది.

అదే విధంగా అధిక ధరలను, పన్నులను తగ్గించాలని, జీతాలు, కరువు భత్యం పెంచాలని, ఇండ్లకు, అద్దెలు తగ్గించాలని, ఆహార పదార్థాలలో వ్యాపారాన్ని, ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయాలని మొదలైన కోర్కెలపై దేశవ్యాపకంగా కార్మిక వర్గాన్ని సమీకరించి 1964 ఫిబ్రవరి 20-22 తేదీలలో కార్యకర్తల నిరసన వ్రతం, మార్చి 7 వ తేదీన ఫ్యాక్టరీ గేట్ల ఎదుట ప్రదర్శనలు, ఏప్రిల్ 6 వ తేదీన పార్లమెంటుఎదుట సత్యాగ్రహం అనేక ప్రత్యక్ష కార్యక్రమానికి మూలకారకులై



శ్రీ యం. వి. భద్రం
(రాజ్యసభ మాజీ సభ్యులు)

కార్యక్రమం కారణాంతరాలచే ఉప సంహరించబడింది) అ॥ భా॥ ట్రే॥ యూ॥ కాంగ్రెస్ యిచ్చిన పిలుపు ననుసరించి విశాఖలోని హార్బర్, హాస్పిటల్, మ్యునిసిపల్, రిక్షా, ఆంధ్ర యూనివర్సిటీ కార్మిక సంఘాల తరఫున కామ్రేడ్సు భద్రం, గురుమూర్తి, జలాల్, కృష్ణగారడి, వీరితోపాటు రోజుకొక జట్టు చొప్పున 40 మంది యితర కార్మికులు నిరసన వ్రతంలో పాల్గొన్నారు. ఫిబ్రవరి 23 న గొప్ప ప్రదర్శన, బహిరంగ సభలతో యీ కార్యక్రమం ముగిసింది. అలాగే చిట్టివలసలో కామ్రేడ్స్ వల్లభరావు, శ్రీదేవిలో విద్యుచ్ఛక్తి కార్మిక సంఘానికి చెందిన కామ్రేడ్స్ డి. రాముడు, శాంతిరాజు, సాంబమూర్తిరాజు మొదలైన 8 మంది నిరాహారవ్రతంలో పాల్గొన్నారు. మార్చి 7 వ తేదీన పైనచెప్పిన సంఘాల కార్మికులు తమతమ ఫ్యాక్టరీ గేట్లఎదుట ప్రదర్శనలు జరిపారు.

ఈ పోరాటాలలోపాటు ఈ నాడు అ॥భా॥ ట్రే॥యూ॥ కాంగ్రెసు నాయకత్వాన జిల్లాలోని అనేక పరిశ్రమలకు చెందిన కార్మిక కుటుంబాలకు నిత్యం యితర ముఖ్యులహోర పదార్థాలను చౌకధరలకు నిత్యం సరఫరా అయ్యేటట్లు చూడబడుతూంది.

ప్రభుత్వం అవలంబిస్తున్న అవకతవక ధరలవిధానము, ఆహార తనిఖీ విధానాల ఫలితంగా అనేక యిబ్బందులకు గురిఅవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు, యిన్సూరెన్సు కంపెనీలకు చెందిన ఉద్యోగులు తమతమ సంఘాలను నిర్మించుకుని గత 10 సంవత్సరాలుగా అందోళనకు పూనుకుంటున్నారు. జిల్లాలోని యీ ఉద్యోగులు తమతమ సంఘాలలో సమీకృతులై వారి రాష్ట్ర, అఖిలభారత సంఘాల ఆదేశానుసారం అనేక రూపాలలో ప్రదర్శనలు, ఆందోళన కొనసాగిస్తున్నారు.

1960 వ సం॥ జూలైలో కేంద్ర ప్రభుత్వోద్యోగులు యావన్మంది ఏకమై 5 రోజులుగా జరిపిన సమ్మె పోరాటానికి అ.భ.ట్రే.యూ. కాం. తన సర్వశక్తులా సహకారం చేసింది. ఆ సందర్భంలో సంఘ కార్యకర్తలలోపాటు కామ్రేడ్ భద్రం జైలుకు సంపింపబడ్డారు. 1961 లో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు చేసిన డి. ఏ. ప్రదర్శన, యీ సంవత్సరం మార్చి 22 న యితర ప్రభుత్వ పారిశ్రామిక కార్మికులతో సంఘీభావం నెలకొల్పుతూ వాడుజరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శన, 23 న జరిగిన సమ్మె ప్రయత్నం ప్రముఖంగా పేర్కొనదగినవి. దీని యీ పోరాటాల సందర్భంలో యీ ఉద్యోగస్తులను అంతమంచగా అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు స్థానిక నాయకత్వం అనేక రూపాలలో తన సహోదర సహకారాలను అందజేయడం ద్వారా కార్మికులకు వీరికి మధ్య అభేద్యమైన సంఘీభావాన్ని నిర్మింపజేసి దోహదం చేసింది.

ఈ విధంగా 1936 నుండి యీనాటి వరకు అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందిన జిల్లా నాయకత్వం జిల్లాలోని కార్మికవర్గానికి, తదితర కష్టజీవులకు సంఘ చైతన్యాన్ని కలిగించటంలోను, సంఘ నిర్మాణం గావించటంలోను, వారి కోర్కెలపైన విచిత్ర రకాల పోరాట ఉద్యమాలను సమర్థవంతంగా ప్రముఖ పాత్రను నిర్వహించటంద్వారా అధికభాగం కార్మికులకు ప్రయోజనకారులుగా రూపొందించి తనను అనేక కీలక పరిశ్రమలలోని, తదితర చిన్న, పెద్ద పరిశ్రమల్లోని 25 సంఘాలకు చెందిన వేలాది కార్మికుల అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు జెండాక్రింద సమీకృతం అయ్యారు. అనేకమంది యితరులు దాని నాయకత్వాన్ని అర్థిస్తున్నారు.

శ్రీ యస్. యస్. మిరాజ్‌కర్
(అ. భా. ట్రే. యూ. కా. అధ్యక్షులు)
మహాసభ ప్రారంభకులు

శ్రీ ఇంద్రజిత్ గుప్తా (యం. పి.)
(ఏ. ఐ. టి. యు. సి. కార్యదర్శి)



శ్రీ కే. ఎల్. నరసింహం
ఏ. ఐ. టి. యు. సి. అధ్యక్షులు

శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి
(అం. ప్ర. ట్రే. యూ. కాంగ్రెస్
ప్రధాన కార్యదర్శి)

ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 4 వ మహాసభ

విశాఖపట్నం ఏప్రిల్ 14-17 తేదీల్లో

జండా ప్రతిష్ఠావకులు:

శ్రీ ఇంద్రజిత్ గుప్తా (ఎం. పి.) (కార్యదర్శి ఏ. ఐ. టి. యు. సి.)

మహాసభ ప్రారంభకులు:

శ్రీ ఎస్. ఎస్. మిరాజ్‌కర్ (అధ్యక్షులు, ఏ. ఐ. టి. యు. సి.)

కార్యక్రమం:

14 వ తేదీ: 10 గంటలకు జండా ప్రతిష్ఠావన, ప్రారంభోపన్యాసం, అధ్యక్షోపన్యాసం, సందేశాలు; కార్యదర్శి నివేదిక.

15 వ తేదీ: ఉదయం 9 గంటలనుండి కార్యదర్శి నివేదికపై, చర్చ వివిధ తీర్మానాలు, సాయంత్రం 8 గంటలకు ప్రభుత్వరంగంలోని ట్రేడ్‌యూనియన్ ప్రతినిధుల సమావేశం.

16 వ తేదీ: ఉదయం 9 గంటలనుండి పరిశ్రమలవారీ సమావేశాలు — సాయంత్రం 6 గంటలకు కనీస వేతనచట్టం క్రింద పనిచేస్తున్న పరిశ్రమల కార్మిక ప్రతినిధుల సమావేశం.

